సర్వే కట్టుదిట్టంగా నిర్వహించాలి

• అదనపు కలెక్టర్ జీవీ శ్యాంప్రసాద్‌లాల్

ధర్మారం: మండలంలో చేపట్టిన ప్రభుత్వ భూముల సర్వేను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ జీవీ శ్యాంప్రసాద్‌లాల్ ఆదేశించారు. ధర్మారం మండలం బొమ్మారెడ్డిపల్లి గ్రామశివారులో శనివారం సర్వే అధికారులు నిర్వహిస్తున్న భూసర్వే పనులను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. బొమ్మారెడ్డిపల్లి గ్రామ శివారులోని


సర్వే పనులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 375లోని 23.8ఎకరాల భూమిలో సర్వే పనులను అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఖిలావనపర్తి గ్రామశివారులోని ప్రభుత్వ భూమి సర్వే పనులు పూర్తయినట్లు ఆయన వివరించారు. బొమ్మారెడ్డిపల్లి గ్రామంలో అదనపు సర్వే బృందాలను ఏర్పాటు చేసి త్వరగా పూర్తి చేయాలని సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్‌ను జేసీ ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అరిషోద్దిన్, ఆర్ఐ వరలక్ష్మి, సర్వే అధికారులు పాల్గొన్నారు.

ఉన్నతస్థాయికి చేరుకునేలా చదవాలి

ధర్మారం: విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులు, గురువులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. ధర్మారం మండలం మల్లాపూర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయానికి విశాఖ ట్రస్టు మంజూరు చేసిన 50బెంచీలను శనివారం ట్రస్టు కోఆర్డినేటర్ కాడే సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఎంపీ అందజేశారు. ఈ సందర్భంగా విద్యాలయంలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీ పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ దేవసేనా అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ మాట్లాడారు. విద్యార్థులు పరిశోధన సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులకు మంచినీటి వసతి కల్పించేందుకు ట్రస్టు ఆధ్వర్యంలో బోర్‌వెల్ మం


మాట్లాడుతున్న పెద్దపల్లి ఎంపీ వంశీ

జూరు చేస్తానని హామీ ఇచ్చారు. పేరెంట్స్ కమిటీ చైర్మన్ సుంచు మల్లేశం, ప్రిన్సిపాల్ దేవసేనా, మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య రూప్లానాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, బ్లాక్–2 అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, నాయకులు బద్దం అజయ్‌పాల్‌రెడ్డి, పాలకుర్తి రాజేశంగౌడ్, గందం మహిపాల్, పోనవేని స్వామి పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి


సన్మానిస్తున్న కళాశాల చైర్మన్ వేణుగోపాల్

సుల్తానాబాద్‌రూరల్: విద్యార్థి దశలోనే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సుల్తానాబాద్ మున్సిఫ్ కోర్టు జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. సుల్తానాబాద్ మండలం దుబ్బపల్లిలోని నిగమా ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ కళాశాలల్లో ర్యాగింగ్ చేయడం నేరం అని అన్నారు. అనంతరం కళాశాల చైర్మన్ వేణుగోపాల్, అధ్యాపక బృందం జడ్జిని సన్మానించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి జోగుల రమేశ్, ఏజీపీ ఆవుల లక్ష్మీరాజం, లోక్ అదాలత్ సభ్యులు లక్ష్మీకాంతరెడ్డి, న్యాయవాదులు తిరుపతిరెడ్డి, రవీందర్ ఉన్నారు.

హిందూ ఆలయాలపై దాడులు అరికట్టాలి

కోల్‌సిటీ: హిందు ఆలయాలపై, హిందువులపై రాష్ట్రంలో జరుగుతున్న దాడులను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు విశ్వహిందూ పరిషత్, బజరందళ్ నాయకులు తెలిపారు. రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా శనివారం, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట బజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్ నాయకులు ధర్నా నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి అయోధ్య రవి మాట్లాడుతూ సికింద్రాబాద్‌లో హిందూ దేవాలయంపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ టీ జంక్షన్ నుంచి బల్దియా వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం బల్దియా అసిస్టెంట్ కమిషనర్


ధర్నాలో విశ్వహిందూ, బజరంగ్‌దళ్ నాయకులు

రాజలింగు, సెక్రటరీ రాజుకు వినతిపత్రం అందజేశారు. విశ్వహిందూ పరిషత్ నగర కార్యదర్శి మ్యాడగోని రవీందర్, బజరంగ్‌దళ్ జిల్లా సంయోజక్ సంపత్ యాదవ్, అడిగొప్పుల రాజు, వెంకటస్వామి, మునగాల సంపత్, కండపర్తి లింగన్న పాల్గొన్నారు.

బదిలీ వర్కర్లకు జనరల్ మజ్దూర్లుగా పదోన్నతి

గోదావరిఖని: సంస్థవ్యాప్తంగా ఉన్న బదిలీ వర్కర్లకు జనరల్ మజ్దూర్లుగా పదోన్నతి కల్పించేందుకు యాజమాన్యం అంగీకరించిందని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణిలో 190/240 మస్టర్లు పూర్తిచేసిన 2,349 మంది బదిలీ వర్కర్లుగా మారబోతున్నారని పేర్కొన్నారు. 2024 సెప్టెంబర్ నుంచి పదోన్నతి వర్తించేలా ఆఫీస్ ఆర్డర్ త్వరలో యాజమాన్యం అందజేయనుందన్నారు.

నిబంధనలు పాటించని స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి

గోదావరిఖనిటౌన్: ప్రత్యేక తరగతుల పేరుతో కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థులను మానసిక వేదనకు గురి చేస్తున్నాయని, నిబంధనలు పాటించని పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణికుంట్ల ప్రీతం డిమాండ్ చేశారు. స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా సెలవు దినాల్లో కూడా పాఠశాలలు నడుపుతున్నారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు నడుపుతున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు


మట్లాడుతున్న ప్రీతం

తీసుకోవాలని. లేకుంటే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కార్యాలయాలు ముట్టడిస్తామన్నారు. కార్పొరేషన్ కార్యదర్శి ఎల్క పల్లి సురేశ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మాతంగి సాగర్, నాయకులు కల్వల సునీల్, ప్రణీత్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం


క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

ఓదెల: మండలంలోని రూపునారాయణపేట నుంచి ఇందుర్తి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.2కోట్ల నిధులను పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు మంజూరు చేసినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రూపునారాయణపేటలో శనివారం ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. పాత్కపల్లి సింగిల్‌విండో చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఉపాధిహామీ గ్రామసభలు

కమాన్‌పూర్: మండలంలోని గుండారం, జూలపల్లి గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ గ్రామసభలను శనివారం నిర్వహించారు. ఉపాధిహామీలో చేపట్టే పనులను గుర్తించారు. ఎంపీడీవో లలిత, ఏపీవో లావణ్య, కార్యదర్శులు శంకర్, ప్రసాద్, టీఏ అఖిల, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఐటీఐలో నూతన కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

రామగుండం: పట్టణంలోని ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (ఐటీఐ) ప్రస్తుతం అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్‌గా గుర్తించారు. స్వయం ఉపాధిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు నూతన కోర్సులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సురేందర్ తెలిపారు. విద్యార్థులు htpps://iti.telangana.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని ట్రైనింగ్ ఆఫీసర్ పి.విద్యాసాగర్‌రెడ్డి సూచించారు.

నూతన కోర్సులు, సీట్ల వివరాలు..

- మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ (ఏడాది కోర్సు)– 40 సీట్లు
- ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ (ఏడాది కోర్సు)– 40 సీట్లు
- ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్ (ఏడాది కోర్సు) – 20 సీట్లు
- బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైర్ (మెకానికల్, రెండేళ్ల కోర్సు) – 24 సీట్లు
- అడ్వాన్స్ సీఎన్‌సీ మెషినింగ్ టెక్నీషియన్ (రెండేళ్ల కోర్సు) – 24 సీట్లు
- మెకానికల్ ఎలక్ట్రికల్ వెహికల్ (రెండేళ్ల కోర్సు)– 24 సీట్లు


రామగుండం ప్రభుత్వ ఐటీఐ కాలేజ్

సంక్షిప్త వార్తలు

• గాలివానకు కూలిన మండపం షెడ్డు

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి రోడ్‌లో ఉన్న వినాయక మండపం షెడ్డు శనివారం రాత్రి వచ్చిన గాలివానకు కూలింది. ఒక్కసారిగా వచ్చిన బలమైన గాలికి షెడ్డు రోడ్డుపై కూలడంతో రోడ్డుపై రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మండపం నిర్వాహకులు కూలిన షెడ్డు తొలగింపు పనులు చేపట్టారు.

• రెండు బైకులు ఢీ.. ఇద్దరికి తీవ్రగాయాలు

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం టెంపరరీ టౌన్‌షిప్ గేట్ సమీపంలోని రాజీవ్ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి. ఎన్టీపీసీ స్టేషన్ పరిధిలోని న్యూపీకే రామయ్యకాలనీకి చెందిన మంగరాజ్ కరణ్ స్కూటీపై వెళ్తుండగా అదే దారిలో వస్తున్న విలేజ్ రామగుండం ప్రాంతానికి చెందిన గన్న రమేశ్ ఎదురెదురుగా ఢీకొన్నారు. ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో ఎన్టీపీసీ పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకుని గాయపడిన ఇద్దరినీ చికిత్స నిమిత్తం గోదావరిఖని ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రికి తీసుకెళ్లారు.

• ఓటరు అవగాహన సదస్సు

గోదావరిఖనిటౌన్: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు అవగాహన కార్యక్రమాన్ని స్థానిక శారదానగర్‌లోని శ్రీసరస్వతి శిశు మందిర్ పాఠశాలలో టీపీటీఎఫ్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు ఆవుల రాజేశ్‌యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతీ గ్రాడ్యుయేట్ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు.

• పరామర్శ

పాలకుర్తి: మండల పరిధిలోని పలు గ్రామాల్లో వివిధ కారణాలతో ఇటీవల పలువురు మృతి చెందారు. వారి కుటుంబాలను మక్కాన్‌సింగ్ సేవాసమితి అధ్యక్షురాలు, ఎమ్మెల్యే సతీమణి మనాలీ ఠాకూర్ శనివారం పరామర్శించారు. ఈసాలతక్కళ్ళపల్లి, కుక్కలగూడుర్, వేంనూర్, పుట్నూర్, గుడిపల్లి, రామారావుపల్లి గ్రామాల్లో పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్, నాయకులు తోట ప్రశాంత్, నరేశ్, మాచర్ల శ్రీనివాస్ ఉన్నారు.

• విద్యార్థులకు బ్యాగులు, డిక్షనరీలు పంపిణీ

కమాన్‌పూర్: మండలంలోని కమాన్‌పూర్, జూలపల్లి, రొంపికుంట ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూత్ ఫర్ సేవా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శనివారం బ్యాగులు, డిక్షనరీలు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ప్రోగ్రాం వలంటీర్లు రజిత, మహేశ్, శంకర్, శ్రీకాంత్, అరుణ్, తేజ పాల్గొన్నారు.

• మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

ముత్తారం: మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ కూడా అందరి బాధ్యత అని ఎంపీడీవో సురేశ్ అన్నారు. ముత్తారం మండలం మచ్చుపేటలో శనివారం ప్రధాన రహదారి పక్కన నాటిన మొక్కలను ఎంపీడీవో పరిశీలించారు. ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, కార్యదర్శికి ఉన్నారు.

• క్రికెట్ పోటీలు ప్రారంభం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ మైదానంలో స్వర్గీయ కొంతం శ్రీనివాసరెడ్డి (మున్సిపల్ కౌన్సిలర్) స్మారక క్రికెట్ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. మేజర్ పంచాయతీ వార్డు సభ్యుడిగా, మున్సిపల్ కౌన్సిలర్‌గా సేవలందించిన కొంతం శ్రీనివాసరెడ్డి స్థానికులకు అందించిన సేవలు మరువలేనివని వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సదానందం, జీవన్‌రెడ్డి, వంశీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

• అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

మంథని: మంథని శివారులోని గౌడ్స్, పద్మశాలీ కులస్తులకు కేటాయించిన స్థలాల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని శనివారం స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీకి వినతిపత్రం అందించారు. మండలంలోని సూరయ్యపల్లి గ్రామ మాజీ వార్డు సభ్యుడు అరెల్లి కిరణ్‌గౌడ్, విద్యార్థి జేఏసీ నాయకుడు బెజ్జంకి డిగంబర్, నాయకుడు బూడిద తిరుపతి వినతిపత్రం అందజేశారు.

• పీఎం విశ్వకర్మ రుణాలు ఇవ్వాలి

పెద్దపల్లిరూరల్: కేంద్ర ప్రభుత్వం చేతివృత్తుల పనివారికి ఎలాంటి షరతులు లేకుండా స్వయం ఉపాధి పథకాలకు రుణాలు మంజూరు చేస్తోంది. కానీ పెద్దపల్లి ప్రాంత బ్యాంకర్లు లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని, రుణాలివ్వాలని బీజేపీ నాయకులు పల్లె సదానందం, దిలీప్‌కుమార్, శివంగారి సతీశ్ అన్నారు. పెద్దపల్లిలో శనివారం వారు మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఫొటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన విధంగానే ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటాలను కూడా వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు సమ్మయ్య, రాజీవీరు, కొమురయ్య, వెంకటేశ్, శ్రీనివాస్, జగన్, కరుణాకర్, అనిల్, రవి పాల్గొన్నారు.

• పుట్ట మధు ఆరోపణలు అర్థరహితం

రామగిరి: పెద్దపల్లి జెడ్పీ మాజీ చైర్మన్ పుట్ట మధు కాంగ్రెస్ పార్టీపై, మంత్రి శ్రీధర్‌బాబుపై చేసిన ఆరోపణలు అర్థరహితమని ఐఎన్‌టీయూసీ ఆర్జీ–3 డివిజన్ వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్‌రెడ్డి అన్నారు. సెంటినరీకాలనీ శ్రీపాదభవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి సంస్థ మీద, మంత్రి శ్రీధర్‌బాబుపై చేసిన ఆరోపణలు అవాస్తమని, పుట్ట మధు చేసిన వ్యాఖ్యలను ఐఎన్‌టీయూసీ తరఫున ఖండిస్తున్నామన్నారు. కాంట్రాక్టు కార్మిక సంఘం జిల్లా జనరల్ సెక్రటరీ కిరణ్‌రెడ్డి, నాయకులు రామిండ్ల మనోహర్, బత్తుల రమేశ్, సాయికృష్ణ, మద్దీ రాజ్‌కుమార్, ఉడుత శంకర్, మల్లారెడ్డి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

క్లుప్తంగా

అభివృద్ధి పనులు ప్రారంభం


వివిధ శాఖల అధికారులతో కమిషనర్

రామగుండం: కార్పొరేషన్ 21వ డివిజన్ పరిధిలో టీయూఎఫ్ఐడీసీ నిధులతో పలు అభివృద్ధి పనులను శనివారం కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ బింగి అనిల్‌కుమార్ ప్రారంభించారు. ముఖ్యంగా కాలనీలలో అంతర్గత సీసీ రహదారులు, డ్రైనేజీల నిర్మాణ పనులు ప్రారంభించారు. అదేవిధంగా ఇప్పటికే నిర్మాణ దశలో ఉన్న పనులు పరిశీలించారు. కాగా నిర్మాణాల విషయంలో రాజీపడే ప్రసక్తి లేదంటూ వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. కమిషనర్‌తో స్థానిక కాంగ్రెస్ నాయకుడు మీర్జా సలీంబేగ్, అధికారులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ


పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

ఎలిగేడు: మండలంలోని లాలపల్లికి చెందిన గుర్రం మల్లారెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి శనివారం మృతుని కుటుంబసభ్యులను పరామర్శించారు. మల్లారెడ్డి మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, నాయకులు తానిపర్తి మోహన్‌రావు, బద్దం తిరుపతిరెడ్డి, కల్లెం శ్రీనివాసరెడ్డి, సుజికి రాజేశ్వర్‌రెడ్డి, తీపిరెడ్డి రవీందర్‌రెడ్డి, మీసరగొండ మల్లేశం, చిగుర్ల జగన్, బాసంపల్లి వినోద్, న్యాతరి పోచయ్య, కాంపల్లి బాపయ్య, మల్లారెడ్డి అశోక్‌రెడ్డి, పరమేశ్‌రెడ్డి, బాపురెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు పట్టుదల, క్రమశిక్షణ తప్పనిసరి

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని గాయత్రీ విద్యానికేతన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ సైకాలజిస్టు, ట్రైనర్ తిరునగరి శ్రీహరి విద్యార్థులతో నిర్వహించిన మోటివేషనల్ ప్రోగ్రాంలో పలు సూచలు చేశారు. విద్యార్థి దశలో అనుసరించాల్సిన పద్ధతులు, ఎంచుకున్న లక్ష్యం చేరుకునేందుకు ఉండాల్సిన లక్షణాలు వివరించారు. విద్యాసంస్థల అధినేత శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్ పాల్గొన్నారు.

శ్మశాన వాటికలో పిచ్చిమొక్కల తొలగింపు



రామగుండం: పట్టణంలోని పెద్దచెరువు పక్కనున్న హిందూశ్మశాన వాటికను శనివారం శుభ్రం చేశారు. అయితే శ్మశాన వాటిన పూర్తిగా పిచ్చిమొక్కలతో నిండి అపరిశుభ్రంగా మారింది. శ్మశాన వాటిక ప్రాంగణం పెద్ద చెరువు ఒడ్డున ఉండడంతో పాటు ప్రహరీ లేకపోవడంతో ప్రాంగణంలో పూర్తిగా పిచ్చిమొక్కలు పెరిగి విషప్రాణుల సంచారం పెరిగింది. కాగా దహనం చేసేందుకు కనీసం ప్లాట్‌ఫారంపైకి కూడా చేరుకోలేని పరిస్థితి. దీనిపై సాక్షి దినపత్రికలో ప్రచురితమైన కథనాలపై స్పందించిన ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్ ఆదేశాల మేరకు మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ నాయకుడు మహ్మద్ ఉస్మాన్‌షరీఫ్ జేసీబీ సాయంతో పరిసరాలను శుభ్రం చేయించారు.

నిధుల మంజూరుపై హర్షం

కమాన్‌పూర్: మండలలో అభివృద్ధి పనులకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నిధులు మంజూరు చేయడంపై కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వైనాల రాజు, పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్‌రావు, గుండారం మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రం నుంచి పెంచికల్‌పేట వరకు డబుల్ రోడ్డు నిర్మాణం కోసం రూ.4కోట్లు, గుండారం పరిధిలోని మంగపాట దారిలో ఉన్న బండల వాగుపై బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.3కోట్ల నిధులు మంజూరయ్యాయి.

బీసీ సంక్షేమం కోసం కృషి

పెద్దపల్లిరూరల్: బీసీ సమస్యల పరిష్కారం కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ ఎంతో కృషి చేస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం నాయకుడు తాడూరి శ్రీమన్నారాయణ అన్నారు. హైదరాబాద్‌లో శనివారం ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి సత్కరించారు. స్థానిక సంస్థల్లో బీసీ డిక్లరేషన్ రిజర్వేషన్ల అమలు తీరుపై చర్చించారు. స్థానిక ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ల పెంపుదలతో బీసీల భాగస్వామ్యం పెరుగుతుండడం హర్షణీయమన్నారు.



సుల్తానాబాద్‌రూరల్: సుల్తానాబాద్ మండలం మానేరు వాగులోంచి ఇసుక తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ల యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇసుకపై కవర్ కప్పకపోవడంతో రోడ్డుపై వెళ్తుంటే వెనకాలే వస్తున్న వాహనాదారుల కళ్లల్లో ఇసుక పడి తీవ్ర అవస్థలు పడుతున్నామని వాహనాదారులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని ఇసుకపై కవర్ కప్పి తరలించేలా చూడాలని కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మా ఫోన్ నంబర్ : 98499 71500

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

సింగరేణి వార్తలు

బొగ్గు నాణ్యతతో సంస్థకు ఉజ్వల భవిష్యత్

గోదావరిఖని: బొగ్గు నాణ్యతతోనే సంస్థకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఆర్జీ–1 ఇన్‌చార్జి జీఎం చంద్రశేఖర్ అన్నారు. స్థానిక ఆర్‌సీవోఏ క్లబ్‌లో జీఎం ఆఫీస్, సివిల్, ఏరియా వర్క్‌షాప్, ల్యాబ్, సీఎస్‌పీ, ఏరియా హాస్పిటల్‌తో పాటు పలు డిపార్ట్‌మెంట్లకు సంబందించిన ఉద్యోగులు, అధికారులతో ఉజ్వల సింగరేణి–ఉద్యోగుల పాత్రపై శనివారం నిర్వహించిన మల్టీ డిపార్ట్‌మెంట్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అంకితభావం, సమష్టి కృషితో ముందుకు సాగాలని సూచించారు. నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ సంస్థను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలన్నారు. ప్రమాదరహిత సింగరేణిగా తీర్చిదిద్దడంలో అందరి సహకారం అవసరమన్నారు. కార్యక్రమంలో


మాట్లాడుతున్న చంద్రశేఖర్

అధికారుల సంఘం ప్రతినిధి క్రాంతి, ఏఐటీయూసీ డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, కమిటీ సభ్యులు ఆంజనేయులు, రాజన్న, డీవీరావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ శ్రవణ్‌కుమార్, సారంగపాణి, వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

రీజనల్ స్థాయి క్రీడాపోటీలు ప్రారంభం

రామగిరి: ఆర్జీ–3, ఏపీఏ వర్క్‌పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం రీజనల్ స్థాయి క్రీడాపోటీలను ఏపీఏ ఎస్‌వోటూ జీఎం బి.సత్యనారాయణ ప్రారంభించారు. సెంటినరీకాలనీ రాణిరుద్రమ దేవి క్రీడా ప్రాంగణంలో ఆర్జీ–3, ఏపీఏ, భూపాల్‌పల్లి ఏరియాల రీజనల్ స్థాయి ఫుట్‌బాల్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కంపెనీ, కోల్ ఇండియా స్థాయి పోటీలలో నైపుణ్యం సాధించి రీజియన్ పేరు నిలబెట్టాలన్నారు. గుర్తింపు, ప్రాతినిధ్య, అధికారుల సంఘాల ప్రతినిధులు జూపాక రాంచందర్, కోట రవీందర్ రెడ్డి, టి.నాగేశ్వరరావు, పర్సనల్ విభాగాధిపతి


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఏపీఏ ఎస్‌వోటూ జీఎం బి.సత్యనారాయణ

బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శి సునీల్ ప్రసాద్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్శ శ్రీనివాస్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కె.వి.నరసింహారెడ్డి పాల్గొన్నారు.

బదిలీ వర్కర్లకు జనరల్ మజ్దూర్‌గా ప్రమోషన్ కల్పించండి

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణిలో పనిచేస్తున్న అండర్ గ్రౌండ్ బదిలీ వర్కర్లకు వెంటనే జనరల్ మజ్దూర్‌గా ప్రమోషన్ కల్పించాలని సీఐటీయూ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మంద నరసింహారావు డిమాండ్ చేశారు. ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్ కాలనీ సీఐటీయూ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు నెలల క్రితం సింగరేణి యాజమాన్యం 190/240 మస్టర్లు నిండిన బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్‌గా రెగ్యులరైజ్ చేస్తామని ప్రకటించి రెండు నెలలు అవుతున్నా ఇప్పటి వరకు ఆచరణకు నోచుకోలేదన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం స్పందించి తక్షణమే కార్మికులకు రావాల్సిన ప్రమోషన్లు న్యాయబద్ధంగా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముత్యంరావు, వినయ్, ప్రవీణ్‌కుమార్, ఉల్లి మొగిలి, వెంకన్న, సంతోష్, రామ్‌సాగర్, రాంప్రసాద్, సంపత్ పాల్గొన్నారు.

హెచ్‌ఆర్‌సీఐ జిల్లా అధ్యక్షుడిగా రాజేందర్



రామగుండం: కుందనపల్లి అనుబంధ గ్రామం అక్బర్‌నగర్‌కు చెందిన కొండల రాజేందర్ కుమార్‌ను హ్యూమన్ రైట్స్ కౌన్సెలింగ్ ఫర్ ఇండియా (హెచ్‌ఆర్‌సీఐ) జిల్లా అధ్యక్షుడిగా నియమించారు. శనివారం కౌన్సిల్ నేషనల్ చైర్మన్ చెన్నుపాటి శ్రీకాంత్, జాతీయ ప్రధాన కార్యదర్శి నందం నర్సింహులు నియామక ఉత్తర్వులు జారీ చేశారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

సుల్తానాబాద్: జగిత్యాల జిల్లా కేంద్రంలో జరగనున్న రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు సుల్తానాబాద్ సెయింట్ మేరీస్ హైస్కూల్ విద్యార్థి అఖిల్ ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ శౌరెడ్డి తెలిపారు. పాఠశాల ఆవరణలో శనివారం అఖిల్‌ను ఆయన అభినందించారు. ఈ నెల 18న జిల్లా కేంద్రంలో జరిగిన అండర్14 ఖోఖో పోటీల్లో అఖిల్ ప్రతిభ కనబర్చి ఎంపికయ్యాడు. వ్యాయామ ఉపాధ్యాయులు కె.ప్రవీణ్, రాకేశ్ విద్యార్థిని అభినందించారు.

అన్నయ్యగౌడ్‌కు స్వాగతం


శ్రేణులకు అభివాదం చేస్తున్న అన్నయ్యగౌడ్

సుల్తానాబాద్‌రూరల్/సుల్తానాబాద్: జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా అంతటి అన్నయ్యగౌడ్ జిల్లాకు వస్తుండగా శనివారం మండలంలోని గర్రెపల్లి వద్ద కాంగ్రెస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. అక్కడి నుంచి సుల్తానాబాద్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.

హెడ్‌కానిస్టేబుల్‌కు ఏఎస్సైగా పదోన్నతి

ఓదెల: మండలంలోని పొత్కపల్లి పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న అనుమండ్ల కిషన్ ఏఎస్సైగా శనివారం పదోన్నతి పొందాడు. 1989 బ్యాచ్‌కు చెందిన చెందిన కిషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఏఎస్సైగా ప్రమోషన్ ఇస్తూ ఉత్తర్వులు జారీచేసింది. రామగుండం సీపీ శ్రీనివాస్ కిషన్‌కు అభినందనలు తెలిపారు.

అంగన్‌వాడీలో వైద్య పరీక్షలు

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం–1లో శనివారం ఆర్బీఎస్ ఆధ్వర్యంలో చిన్నారులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. వైద్యులు విజయ్‌కుమార్, ఐశ్వర్య, అంగన్‌వాడీ టీచర్ కృష్ణకుమారి ఉన్నారు.